# సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

## నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

సోమవారం 12, ఫిబ్రవరి 2024 పేజీలు - 8


# కేసీఆర్ ముక్కునేలకు రాసి క్షమాపణ చెప్పాలి

### ఆ తరువాతే నల్లగొండకు రావాలి

### జిల్లాను సర్వ నాశనం చేసిందే కేసీఆర్

### కేసీఆర్ కోసం ఖాళీ కుర్చీ, పింక్ టవల్......

### ఎల్ఈడీ స్క్రీన్ పెట్టి... నిరసన తెలుపుతాం

### కేఆర్ఎంబి ఫైళ్ల పై సంతకం పెట్టిందే కేసీఆర్, హరీష్ రావు

### పదేండ్లలో దక్షిణ తెలంగాణకు తీరని అన్యాయం

### రోడ్లు, భవనాలు, సినీమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ జిల్లా బ్యూరో

ప్రాజెక్టుల పేరిట కేసీఆర్ రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేశాడని,కృష్ణా నది జలాలపై మాట్లాడే హక్కు కేసీఆర్ కు లేదని రోడ్లు, భవనాలు, సినీమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం మంత్రి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దక్షిణ తెలంగాణకు తీరని అన్యాయం చేసిన కేసీఆర్ ఏం మొఖం పెట్టుకొని నల్లగొండకు వస్తారని ముక్కు నే లకు రాసి క్షమాపణ చేప్పాకే కేసీఆర్ నల్లగొండకు రావాలని మంత్రి డిమాండ్ చేశారు. ప్రాజెక్టుల పేరిట కేసీఆర్ రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేశారని, ఏపి సీఎం జగన్ మోహన్ రెడ్డితో కుమ్మక్కై రాష్ట్రాన్ని ఆంధ్రప్రదేశ్ కు ధారాదత్తం చేశారని ఆరోపించారు. కేఆర్ఎంబి ఫైళ్ల పై సంతకం పెట్టిందే కేసీఆర్, హరీష్ రావు లన్నారు. పాలమూరు, రంగారెడ్డి, ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టులను పట్టించుకోకుండా దక్షిణ తెలంగాణను ఎడారి గా మార్చాడని నిప్పులు చెరిగారు. ఎస్ఎల్‌బిసి ని కుర్చీ వేసుకొని పూర్తి చేస్తానన్న కేసీఆర్ మాట తప్పాడని, సభలో నల్లగొండ ప్రజలకు క్షమాపణ చెప్పాకే కేసీఆర్ మాట్లాడాలన్నారు. కేసీఆర్ కోసం ఖాళీ కుర్చీ, పింక్ టవల్, ఎల్ఈడీ స్క్రీన్ ను పోలీస్ పర్మిషన్ తో పెట్టి నల్లగొండ టౌన్‌లో సభరోజు జిల్లా ప్రజలు వినూత్న నిరసన తెలుపుతారన్నారు. మునిగిపోయే ప్రాజెక్టులు కట్టి వేల కోట్లు దోచుకున్నారని, కేసీఆర్ తో పాటు కేటీఆర్, హరీష్ రావులు పనికి రాని లీడర్ల లన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు వీరికి లేదన్నారు. రాష్ట్ర బడ్జెట్ పై విమర్శలు చేస్తే వారిని ప్రజలే అసహించు కుంటారని ఆయన పేర్కొన్నారు. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ అన్ని రంగాలకు సమ ప్రాధాన్యం ఇచ్చామన్నారు. రాష్ట్ర బడ్జెట్ రూ. 2,75,891 కోట్ల బడ్జెట్ పెట్టామని ప్రతి పైసా ప్రజల సంక్షేమానికి వినియోగిస్తామని బడ్జెట్ ప్రజా ఆమోద యోగ్యమైనదని, బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు కూడా బడ్జెట్ కేటాయించామన్నారు. 13 శాతం మేర రూ. 13 వేల కోట్లు అప్పులకే పోతున్నాయని వెల్లడించారు. నిరుపేదల జీవితాలను బాగు చేసేందుకు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు కోసం రూ. 53,196 కోట్ల రూపాయలు కేటాయించి చిత్త శుద్ధి నిరూపించుకున్నామన్నారు. రాష్ట్రంలో 6 వేల పాఠశాలలను మూసి వేసిన చరిత్ర కేసీఆర్ దన్నారు. ఉద్యమానికి ఊపిరిలూదిన యూనివర్సిటీలను గత ప్రభుత్వం కన్నెత్తి కూడా చూడలేదని మా ప్రభుత్వం విద్యా రంగానికి రూ.21,389 కోట్లు కేటాయించామన్నారు. గాలి కొదిలేసిన కౌలు రైతు కష్టాలకు పరిష్కారం చూపి వారికి కూడా రైతు భరోసా కల్పిస్తున్నామన్నారు. రోడ్లు, భవనాల శాఖకు ఏడాదికి గాను రూ.14, 305 కోట్లని ప్రస్తుతానికి ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ కాబట్టి రూ.4, 768.33 కోట్ల రూపాయలు కేటాయించామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఓఆర్ఆర్ లీజును రూ. 7,330 కోట్లకు ధారాదత్తం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రగతిలో గేమ్ ఛేంజర్ అయినా ఆర్ఆర్ఆర్ కు నిధులు కేటాయించామని, కేటాయించిన ప్రతి పైసా రాష్ట్ర



అభివృద్ధికి ఉపయోగపడాలని బడ్జెట్ రూప కల్పన చేశామన్నారు. రూ.25 వేల కోట్లతో రింగ్ రోడ్డుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి అనుమతి ఇచ్చారని త్వరలో టెండర్ పిలుస్తామన్నారు. తక్కువ ఖర్చులతో పూర్తయ్యే ఏఎంఆర్‌పి, ఎస్ఎల్‌బిసి, కల్వకుర్తి, నెట్టెంపాడు ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేసి నల్లగొండ, మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాలను సశ్యశ్యామలం చేస్తామని అన్నారు. కేసీఆర్ దొంగ దీక్షలు చేసి దళితుని ముఖ్యమంత్రిని చేస్తానని, డబుల్ బెడ్ రూం ఇండ్లను కట్టిస్తామని తప్పుడు మాటలు చెప్పారని ఇప్పుడు ఏ మొఖం పెట్టుకొని ఈ నెల 13న నల్లగొండలో నిర్వహించే బిఆర్ఎస్ సభకు వ స్తారని ? వచ్చే ముందు కేసీఆర్ ముక్కు నే లకు రాసి జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. విలేకరుల సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి నర్సింగ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# 13న నల్లగొండలో బిఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

### గుత్తా అమిత్ రెడ్డి

నల్లగొండ జిల్లా బ్యూరో

కృష్ణా జలాల రక్షణకై ఈ నెల 13న బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నల్లగొండలో నిర్వహించే బహిరంగ సభనను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్ రెడ్డి కోరారు. ఆదివారం నల్లగొండబలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్లగొండ సభతోనే బిఆర్ఎస్ పోరాటం మొదలవుతుందని కృష్ణా జలాలను తెలంగాణ ప్రజలకు అందేలా పోరాడుతామని తెలిపారు. కృష్ణా నది ఉమ్మడి నల్లగొండ జిల్లాకు వరప్రదాయినని 6 లక్షల ఎకరాల ఆయ కట్టుకు ఆయువు పట్టని అని గుర్తు చేశారు. అలాంటి కృష్ణా జలాలను కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రానికి అప్పజెప్పడాన్ని వ్యతిరేకిస్తూ మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ నల్లగొండ లో నిర్వహించే సభతోనే మళ్లీ పోరాటం ప్రారంభమవుతుందన్నారు. కేఆర్ఎంబికి కృష్ణా ప్రాజెక్టులు పోతే తాగు నీటికి కూడా ఇబ్బంది ఏర్పడుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మన ఆధీనంలో ఉంది కాబట్టి ఎప్పుడంటే అప్పుడు నీటిని విడుదల చేసుకున్నామని ఇక నుంచి ఆ వెసులు బాటు ఉండదన్నారు. అదే విధంగా విద్యుత్ ఉత్పత్తికి కూడా ఆటంకం ఏర్పడుతుందన్నారు. రాష్ట్ర హక్కులను కేంద్రానికి అప్పజెప్పడం దుర్మార్గపు చర్య అని ఈ తప్పును కప్పి పుచ్చుకునే ందుకే కాంగ్రెస్ నాయకులు అవాస్తవాలు మాట్లాడుతున్నారన్నారు. పదేండ్లు ఎంత ఒత్తిడి చేసినా ఆనాటి సీఎం కేసీఆర్ కేంద్రానికి తలొగ్గలేదని అమిత్ రెడ్డి గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఆదేశిస్తే నల్లగొండ లేదా? భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఎక్కడినుంచి అయినా పోటీ చేస్తామని ఆయన తెలిపారు. ప్రజలకు సేవ చేయాలన్నదే తన లక్ష్యమని నిత్యం ప్రజల్లో ఉండడమే తన కిష్టమని తెలిపారు. విలేకరుల సమావేశంలో జడ్పిటిసి చిట్ల వెంకన్న, ఐతగోని స్వామి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు ఉపాధి నిచ్చే ఆర్థిక కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉంది

### రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి





నల్లగొండ జిల్లా బ్యూరో

నల్లగొండ జిల్లా కేంద్రంలోని టీటీడీసీలో మహిళలకు ఉద్దేశించి ఆదివారం ఏర్పాటు చేసిన వివిధ వ్యర్థాలతో రూపొందించిన చేతి ఉత్పత్తుల శిక్షణ ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులోల పురుషుల సంపాదన ఒక్కటే కుటుంబానికి సరిపోదని, అందువల్ల మహిళలు ఆదాయం ఇచ్చే ఉపాధి కార్యక్రమాల్లో పాల్గొనాల్సిన అవసరం ఉందని అన్నారు. పేదలకు చేదోడు వాదోడుగా నిలిచి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం అని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వివిధ వ్యర్థాలతో ఉత్పత్తులతో తయారీలో వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చేసే కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకుల కోసం అన్ని రకాల శిక్షణ కార్యక్రమాలను ఇచ్చి వారిలో నైపుణ్యాలు అభివృద్ధి చేసేందుకు 30 కోట్ల రూపాయలతో నైపుణ్యాల అభివృద్ధికి సంబం. దించిన పనులను ఇటీవలే శ్రీకారం చుట్టడం జరిగిందని చెప్పారు. అలాగే నియోజకవర్గంతో పాటు, జిల్లాలోని మహిళలందరికీ ప్రత్యేకించి స్వయం సహాయక మహిళలకు వివిధ వస్తువుల తయారీలో నైపుణ్య అభివృద్ధికై తనతో పాటు, ప్రభుత్వ పరంగా, అలాగే దాతల సహకారంతో ఆదాయం వచ్చే కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వ్యవసాయ వ్యర్థాలతో టీ కప్పులు తయారు చేసే మిషన్‌కు అవసరమైన 15 లక్షల రూపాయలను తన సొంత నిధుల నుండి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. టిటిడిసిలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో వివిధ వ్యర్థాలతో మహిళలు తయారు చేసిన సుమారు 20 రకాల వస్తువులు ప్రదర్శనలో ఉంచడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మీ పథకం ఉచిత బస్సు ప్రయాణంలో ఇప్పటి వరకు 17 కోట్ల మంది ప్రయాణించడం జరిగిందని తెలిపారు. రెండు నెలల్లో గృహలక్ష్మి పథకాన్ని అమలులోకి రానుందని, మరో 10,15 రోజుల్లో 500 రూపాయలకే ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్ల పథకం తీసుకురానున్నట్లు తెలిపారు. మహిళా డిగ్రీ కళాశాలలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థినిలకు కొత్త కోర్సులను నే ర్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన మాట్లాడుతూ మహిళలందరూ స్వయంగా ఆర్థిక కార్య క్రమాలు చేసుకున్నప్పుడే స్వయం సమృద్ధి సాధిస్తామని అన్నారు. జిల్లాలో మహిళా స్వయం సహాయక బృందాల కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని, ఇందుకుగాను ఒక్కొక్కరు కాకుండా గ్రూపుగా ఏదైనా సాధించ వచ్చు అన్నారు. మహిళలు చేపట్టే ఉత్పత్తులకు

మిగతా 3లో

# మైనార్టీ సెల్ అధ్యక్షులుగా ఎస్‌కె.షానూర్ నియామకం



భువనగిరిరూరల్, మేజర్‌న్యూస్ : భువనగిరి మండల మైనార్టీ సెల్ అధ్యక్షులుగా ఎస్‌కె.షానూర్ బాబ, మండల మహిళ మైనార్టీ అధ్యక్షురాలిగా ఎస్‌కె.షబానాను నియమించడం జరిగినది.ఈ సందర్బంగా వారు మాటలాడుతు తమకు ఇచ్చిన గైరవ పదవులతో మండల పరిదిలో మైనార్టీలను కాంగ్రేస్ పార్టీ వైపు మరలుచుతామని,కాంగ్రేస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలను మైనార్టీలకు వివరించుతామని,అదేవిదంగా రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రేస్ అభ్యర్ధు గెలుపు కోసం తమ వంతుగా కృషి చేస్తామని తెల్పారు.ఈ కార్యక్రమములో పలువురు మైనార్టీ సోదరులు పాల్గోన్నారు.

# మాజీ పట్వారి వంగేటి రంగారెడ్డి మృతి



భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణానికి చెందిన వంగేటి విజయ భాస్కరెడ్డి తండ్రి మాజీ పట్వారి వంగేటి రంగారెడ్డి అనారోగ్యంతో మృతి చెందినారు.ఈ సందర్బంగా బిజెపి రాష్ట్ర నాయకులు పివి.శ్యాంసుందర్‌రావు పార్దివ దేహనికి పూలమాల వేసి ఘనంగా శ్రద్దాం.లి ఘటించారు.కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతిని తెలియజేసారు.ఈ కార్యక్రమములో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవింధర్,జిల్లా ప్రదాన కార్యదర్శి నర్ల నర్సింగరావు,జిల్లా ఉపాధ్యక్షులు చందా మహేందర్ గుప్తా,పిట్టల ఆశోక్,పట్టణ అధ్యక్షులు పాదరాజు ఉమాశంకర్ రావు తదితరులు పాల్గోన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మునుగోడు ఎమ్మెల్యే

మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండలం గంగోరిగూడెం గ్రామానికి చెందిన ఈర్ల జంగయ్య  కూతురు మనస్విని, చోల్లేడు గ్రామ శాఖ అధ్యక్షుడు బుడిగపాక రవి కూతురు వివాహ వేడులకు ఆదివారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు. ఎమ్మెల్యే వెంట డీవీవీబీ డైరక్టర్ కుంభం శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమన పల్లి సైదులు,మాజీ జెడ్పీటీసీ జాజుల అంజయ్య, వనం యాదయ్య,అనంత లింగ స్వామీ తదితరులు పాల్గొన్నారు.



# ధన్యజీవి ధనియాకుల గురవయ్య

## - సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : ధన్యజీవి కామ్రేడ్ ధనియాకుల గురవయ్య అని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మండలం నాగులపాటి అన్నారం గ్రామంలో కామ్రేడ్ ధనియాకుల గురవయ్య జ్ఞాపకార్థం నిర్మించిన బస్ షెల్టర్‌లో గురవయ్య 25వ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించి మాట్లాడుతూ కామ్రేడ్ గురవయ్య పాలేరుగా ఉంటూ రాత్రి సమయంలో వయోజన విద్యలో కొద్దిగా చదువుకొని పాలేర్లు, నిరుపేదల సమస్యలపై నిరంతరం పాలకులతో భూస్వాములతో పోరాడుతూ ప్రజాదరణ పొందాడన్నారు. గురవయ్య క్రమశిక్షణను చూసిన సిపిఐ(ఎం) హైకమాండ్ ఆయనను పార్టీలో చేర్చుకున్నారన్నారు. గురవయ్య గ్రామస్థాయి నుంచి అంచలంచెలుగా ఎదిగి సూర్యాపేట తుంగతుర్తి ఉమ్మడి డివిజన్ల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యాడన్నారు. దీంతో ఆయన పార్టీని బలోపేతం చేసి ఈ రెండు డివిజన్లలో పార్టీ ఎంపీపీలు, జెడ్పిటిసిలు, సర్పంచులను అధిక స్థానాలు గెలిపించుకోవడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రత్యర్థిపై బ్యాంకు డైరెక్టర్‌గా ఆయన గెలుపొందడమే కాక, ఆయన భార్య లక్ష్మమ్మను ఉమ్మడి నాగులపాటి అన్నారం గ్రామ సర్పంచ్‌గా గెలిపించుకున్న ఘనత ఆయనకు దక్కిందన్నారు. దీంతోపాటు సింగల్ విండో చైర్మన్లు విద్య కమిటీ చైర్మన్‌లు అధిక శాతం గెలిపించుకుని పార్టీ రాష్ట్ర కమిటీచే ప్రశంసలు అందుకున్న ఘనత ఆయనకు ఉందన్నారు. ఇదంతా చూసిన ఆనాటి కాంగ్రెస్ ప్రత్యర్థులు గురువయ్యతో మనుగడ  సాధించలేమని కుట్ర పన్ని 1999 ఫిబ్రవరి 11న సూర్యాపేటలో ఒంటరిగా వెళ్తున్న గురవయ్యను  మాటు కాసి వేట కొడవళ్ళు, కత్తులు, గొడ్డళ్లతో నరికి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. గురవయ్య జీవితం ఎంతోమందికి ఆదర్శమని అన్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు, ప్రజలు గురువయ్య చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, గురవయ్య కుమారులు ధనియాకుల వెంకటేశ్వర్లు, ధనియాకుల శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి అయితబోయిన సత్యనారాయణగౌడ్, సీనియర్ నాయకులు ముదిగొండ వీరస్వామి, శౌర్యాల జానయ్యచారి, మాజీ లిఫ్ట్ చైర్మన్ ధనియాకుల సత్యనారాయణ, మీసాల లచ్చయ్య, నకరికంటి వెంకటేశ్వర్లు, సతీష్, రమేష్, రాంబాబు, బిక్షం, రవియాదవ్, ఆరవస్వామి, కార్తీక్, సురేష్, ఈదయ్య, అభిలాష్, ఉప్పయ్య, నరసయ్య, నాగరాజు, సత్యం, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## అబాకస్ మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో

# శ్రీ సాయి ప్రశాంతి విద్యార్దుల హవా

భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్ःఅబాకస్ మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో భువనగిరి పట్టణానికి చెందిన ప్రముఖ ప్రైవేట్ పాఠశాల శ్రీ సాయి ప్రశాంతి విద్యార్దుల హవా కొనసాగించారు.జనగామ జిల్లా కేంద్రంలోని సాన్ మరియా హైస్కూల్‌లో ఆదివారం నిర్వహించిన ఇంటర్ డిస్ట్రిక్ (యాదాద్రిభువనగిరి,జనగామ,సూర్యపేట) అబాకస్ ట్యాలెంట్ మ్యాథ్స్ టెస్టులో భువనగిరి కి చెందిన శ్రీ సాయి ప్రశాంతి విద్యా నికేతన్ కు చెందిన విద్యార్దులు 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు  సీనియర్ విభాగంలో మొదటి బహుమతి,జూనియర్ విభాగంలో ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నారు.సీనియర్ విభాగంలో ఐదవ తరగతికి చెందిన కొత్తపల్లి సాయి విఘ్నేష్ మొదటి బహుమతి,జూనియర్ విభాగంలో అశుతోష్ ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నారు.ఈ సందర్బంగా ప్రోత్సహన్ని అందించిన అబాకస్ మ్యాథ్స్  టీచర్ కొడారి కళ్యాణిని స్కూల్ ప్రిన్సిపాల్ యాదయ్య అభినందించారు.ఈ కార్యక్రమము లో విశ్వం ఎడ్యుటెక్ సోల్యూషన్స్ భాధ్యులు ప్రమోద్,ప్రశాంత్, వాసవి, శ్రీ సాయి ప్రశాంతి విద్యా నికేతన్ ఉపాధ్యాయులు ప్రమీల,మౌనిక ,విద్యార్దులు పాల్గోన్నారు.



# రాష్ట్ర బడ్జెట్‌లో విద్యార్దులకు తీవ్ర అన్యాయం చేసిన కాంగ్రేస్ ప్రభుత్వం

## - పల్లెగొర్ల



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఇటివల తెలంగాణ కాంగ్రేస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జేట్‌లో విద్యార్దులకు తీవ్ర అన్యాయం చేసారని బీసీ విద్యార్ది సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగోర్ల మోదీరాందేవ్ యాదవ్ అన్నారు.ఈ సందర్బంగా మాటలాడుతు తెలంగాణ కాంగ్రేస్ ప్రభుత్వం విద్యారంగానికి కేవలం 7.8 అంటే 21389 నిదులను కేటాయించడం దారుణం అని అన్నారు.గతంలో పోల్చితే నేడు కేవలం 1.3 నిధులను మాత్రమే కేటాయించినారని తెల్పారు.వీటితో విద్యార్దులకు చెల్లించాల్సిన ఫీజే రియబంర్స్‌మెంట్,స్కాలర్‌షీప్,నిరుద్యోగ బృతి చెల్లించడం చాల కష్టం అని అన్నారు.ప్రతి మండలానికి ఇంటర్‌నేషనల్ స్కూల్ అని ఎన్నికల ముందు చెపి నిధులు మాత్రం అరకొరగానే విడుదల చేయడం సరికాదూ అని అన్నారు.500 రోట్లతో 570 మండలలో ఎలా ఇంటర్‌నేషనల్ స్కూల్స్ నిర్మిస్తారని అన్నారు.గత ప్రభుత్వం ప్రైవేట్ సంస్దలకు దోచి పెట్టినదని,కాని ఈ ప్రభుత్వ అలా చేయకుడదని అన్నారు.కనీసం విద్యా రంగానికి 15 నుంచి 20 శాతం నిధులు కేటాయించాలని కోరారు. ఈ సమావుశంలో గొలుసుల మధు, విధ్యరత్న, క్రాంతి కుమార్, వెంకటేశ్వర్లు, శ్రీహరి, లింగస్వామి, సుధాకర్ పాల్గోన్నారు.

# కేంద్రంలో మోది నాయకత్వంలోనే అందరికీ న్యాయం

## గావ్ చలో బస్తీ చలో అభియాన్ కన్వినర్ శంభు లింగస్వామి గౌడ్

## - గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులను సన్మానించిన బిజేపీ శ్రేణులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : కేంద్రంలో మోది నాయకత్వంలోనే అందరికీ న్యాయం జరుగుతుందని గావ్ చలో బస్తీ చలో అభియాన్ మునుగోడు మండల కన్వినర్ శంభు లింగస్వామి గౌడ్ అన్నారు.ఆదివారం మండలంలోని చికటిమామిడి గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామములోనీ రామాలయంను శుభ్రం చేసి అనంతరం గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులను సన్మానించినారు. అనంతరం దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను గురించి వివరించినారు. ఈ కార్యక్రమంలో జనయ్య, కర్నాటి లింగయ్య, జీడిమడ్ల జానీ, మధగొని నరేందర్, మునుగోడు మండల సోషల్ మీడియా కన్వినర్ వెంకట్, మందుల, పాలకురి నరేష్, పగిళ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### కొండపైకి ఆటోలను అనుమతించడం పై

## హర్షం వ్యక్తం చేసిన ఏఐటీయూసి నాయకులు



భువనగిరి మేజర్‌న్యూస్ః గత బీఆర్ఎస్ పాలనలో యాదగిరికొండపైకి ఆటోలను అనుమతించక పోవడంతో దాదాపుగా 300 ఆటోల కుటుంబాలు రోడ్డున పడినాయి ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు.. ఈ సందర్భంగా వారి కోసం ఏఐటీయూసీ పలే దఫలుగా పోరాటాలు చేసిన ఫలితమే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఇచ్చిన హామీ మేరకు ఆదివారం కొండపైకి ఆటోలను అనుమతించడంతో హర్షం వెలబుచ్చినారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్యకు యూనియన్ తరుపున ధన్యవాదంలు తెల్పారు. పోరాటాల ద్వారానే సమస్యలు సాధించుకోవచ్చునని తెల్పారు. ఈ కార్యక్రమములో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు గనబోయిన వెంకటేష్, ప్రదాన కార్యదర్శి సామల భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు శోభన్ బాబు పాల్గోన్నారు.

## మృతుని కుటుంబానికి సంతాపం తెలిపిన తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని బక్కహేమ్లు తండ గ్రామానికి చెందిన బిఆర్‌యస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ నాగునాయక్ తాత పాతు లోతు వస్రాంనాయక్ మృతిచెందగా వారి పార్థివాదేహానికి తెలంగాణ ఉద్యమ కారుడు, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజ్ వాణి శ్రీకాంత్ రాజ్ పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. అనంతరం మృతుడు వశ్రాం నాయక్ అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎర్రోజు కృష్ణ, తుంగతుర్తి నియోజకవర్గ నాయకులు జయపాల్ నాయక్, మద్దిరాల యూత్ అధ్యక్షులు సుమన్ నాయక్, బద్రి, ప్రతాప్, గ్రామ శాఖ అధ్యక్షులు రతన్ సింగ్, జలెందేర్, నాగు, శ్రీకాంత్, చంద్రశేఖర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## గురుకుల బాలికల ఆత్మహత్యల పై సమగ్ర విచారణ జరపాలి



నూతనకల్, మేజర్‌న్యూస్ : గురుకుల పాఠశాలల్లో విద్యార్థినిల ఆత్మహత్యలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి చిప్పలపల్లి రవి డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇమాంపేట సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన దగ్గుబాటి వైష్ణవి అనుమానస్పద మృతి, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇద్దరు విద్యార్థినిల ఆత్మహత్యలపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. మృతుల కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, ఉన్నత పాఠశాల, కళాశాలలో బాలికల సమస్యలపై కౌన్సిలింగ్ కమిటీలను ఏర్పాటు చేసి, సైకియాట్రిస్ట్ లను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం గౌరవ సలహాదారులు, వీరభద్ర కిరాణం యజమాని సకినాల వెంకటయ్య కుమారుడు సకినాల శివకుమార్(27) శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 18న తన పెండ్లి ఉండగా బైకుపై బంధువుతో కలిసి పెళ్లి పత్రికలు పంచి వస్తుండగా అమ్మనబోలు పల్లెపాడు మధ్య మూలమలుపు వద్ద ప్రమాదవశాత్తు బైకు అదుపుతప్పి పడడంతో శివకు తలకు గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. దీంతో పెండ్లి కావలసిన ఇంట్లో విషాద ఛాయలు నెలకొన్నాయి. శివమరణంతో అతని కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు విలపించిన తీరు పలువురిని కంటతడి పెట్టించినది. హైదరాబాదులోని మేడిపల్లిలో శివ అంత్యక్రియలు నిర్వహించారు.

***ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళి***




రోడ్డు ప్రమాదంలో సకినాల శివ అకాల మరణం పొందడంతో ఆదివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అతని చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ, మండల అధ్యక్షులు మొగుళ్లపల్లి సోమయ్య, ఇరుకుల వెంకన్న, కోశాధికారి బుక్క విశ్వనాథం, బుస్సా శ్రీనివాస్, గౌరు శ్రీనివాస్, తిప్పిరిశెట్టి శ్రీనివాస్, అనంతుల అశోక్, అనంతుల వెంకటయ్య, సోమ వెంకన్న, సోమ రాజేశ్వర్, బుక్క శ్రీనివాస్, వీరవెల్లి ప్రవీణ్ కుమార్, మాశెట్టి సాయిరాం, బండారు రాజ్ కోటి, రాంపాక శంకర్, గౌరు ప్రకాష్, తేరేటిపల్లి వెంకన్న, బుస్సా రవి, రంగ వెంకన్న, అనంతుల మణి, దామెర సురేష్, కొడిత్యాల శేఖర్, గట్టు సత్యనారాయణ, పాండయ్య కందుకూరు రవి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన డాక్రీ సంస్థల పాదయాత్ర

### కవులకు ఘన సన్మానం



నడిగూడేం, మేజర్‌న్యూస్ : కోదాడ నుండి ఆదివారం ఉదయం ప్రారంభం అయిన డాక్రీ సంస్థల కవి పాదయాత్ర నడిగూడేం రాజా వారి కోట లో ముగిసింది. ఈ సంధర్భంగా పాద యాత్ర లో పాల్గొన్న 60 మంది కవులను ఘనంగా సన్మానించారు. పొట్లూరి హరి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమం లో పొట్లూరీ హరి కృష్ణా, సిలివేరు సాహితీ సేవా కళాపీఠం అధ్యక్షులు లింగమూర్తి, వెంకట స్వామి నాయుడు, కారం శంకర్, కోదాడ రచయిత ల సంఘం అధ్యక్షులు పుప్పాల కృష్ణమూర్తి, కోశాధికారి ఎస్ఎస్ రావు, వ్యాఖ్యాత డి వెంకట్, నిర్మల్ పురుషోత్తం, సాక్షి ఎటిటర్ ప్రకాష్, దామెర్ల నరసింహారావు, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## 16న గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలి

### జిట్ట నగేష్



చిట్యాల, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరశిస్తూ ఫిబ్రవరి 16 న జరిపే గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు. చిట్యాల మండల కేంద్రంలో ఆదివారం ఆయన సిఐటియు వివిధ ప్రజా సంఘాల నాయకులతో కలిసి దేశ వ్యాప్త గ్రామీణ బంద్ (సమ్మె) గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయలేని మోడీ ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రించటంలో పూర్తిగా విఫలం అయ్యిందని విమర్శించారు. పిబ్రవరి 16వ తేదీన కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిపే ఈ సమ్మె కు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొననున్నందున రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు అరూరి శ్రీను, సిఐటియు నాయకులు రాచకొండ శ్యాం సుందర్, రుద్రవరం మహేష్, కడగంచి నర్సింహా, ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఐతరాజు గోపాల్, శ్రీను, దేశబోయిన లింగస్వామి, చంద్రమౌళి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఉపాధి నిచ్చే ఆర్థిక కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉంది

(మొదటిపేజీ తరువాయి)

మార్కెటింగ్ సౌకర్యంతో పాటు, బై బ్యాక్ విధానంలో అమ్మకం చేసేందుకు అనేక కార్యక్రమాలు ఉన్నాయని, గ్రూపుగా మహిళలు కార్యక్రమాలను చేయాల్సిందిగా ఆమె పిలుపునిచ్చారు. జిల్లాలో నిమ్మ, మిల్లెట్స్ లాంటి వాటిపై ఎక్కువ ఉత్పత్తులు చేపడితే వాటికి మంచి మార్కెట్ ఉందని తెలిపారు. డిఆర్డి పిడి కాలిందిని మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాల కార్యక్రమాలను వివరించారు. కాగా బెంగుళూరు ఆధారిత హెడ్ హోల్డ్ హై అనే సంస్థ మహిళల జీవనోపాధులను పెంపొందింపజేసేందుకు వ్యర్థాలతో చేతి ఉత్పత్తులను తయారు చేసే శిక్షణను ఇవ్వడమే కాకుండా, బై బ్యాక్ పద్ధతిలో కొనుగోలు చేసే కార్యక్రమాన్ని చేపట్టేందుకు ముందుకు వచ్చి ప్రదర్శనను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా సుమారు 20 రకాల వ్యర్థాలతో తయారు చేసిన చేతి వృత్తులను ప్రదర్శలో ఉంచారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఆర్డి రవి, మెప్మా పీడీ తదితరులు పాల్గొన్నారు.

## డిండి యస్.ఐగా బొదాసు రాజు



డిండి, మేజర్‌న్యూస్ ; డిండి నూతన యస్.ఐగా బొదాసు రాజు ఆదివారం బాద్యతులు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన బి. సైదులు బదిలిపై దేవరకొండకు వెల్లడంతో, దేవరకొండ పరిదిలోని నేరేడుగొమ్ము నుండి రాజు బదిలిపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతు, లా అండ్ ఆర్డర్ విషయంలో నిబందనలు అందరు పాటించాలని కొరుతు, మండల పరదిలోని అందరికి అందుబాటులో వుంటు సమస్యల పరిస్కారానికి తన శ్యాయశక్తుల శ్రమిస్తానని తెలిపారు. చట్ట వ్పతిరేఖ పనులు ఎవరు చేసిన చర్యలు తప్పవన్నారు. అందరి సహాయ సహాకరాలు తీసుకుంటు మండల సమస్యల పరిస్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

సూర్య



# వన దేవతలను దర్శించుకొని తరించండి

## సమ్మక్క – సారలమ్మ ఆలయంలో విశేష పూజలు

### పూజారి గవిని సైదమ్మ



కోదాడ, మేజర్ న్యూస్ : తొగర్రాయి గ్రామంలోని వన దేవతలు సమ్మక్క - సారలమ్మ దేవాలయాన్ని భక్తులు దర్శించుకొని తరించండి పూజారి గవిని సైదమ్మ విజ్ఞప్తి చేశారు. సమ్మక్క సారలమ్మ ఆలయంలో భక్తుల కోసం అన్ని సౌకర్యాలు కల్పించినట్లు వివరించారు. మేడారం వరకు వెళ్లలేని భక్తులు తొగర్రాయి గ్రామంలోని ఆలయాన్ని సందర్శించి మొక్కులు చెల్లించుకోవచ్చని తెలిపారు. జాతర సందర్భంగా పలు ప్రాంతాల నుంచి హాజరై పూజలు చేశారు. అమ్మవార్లకు బంగారం సమర్పించుకున్నారు.

## రాయగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి

# బ్రహ్మోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ



భువనగిరి, మేజర్‌న్యూస్ ః భువనగిరి మున్సిపాలిటి పరిదిలోని రాయగిరి లోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమమునకు భువనగిరి మున్సిపాల్ మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య పాల్గోని మాటలాడు ఈ బ్రహ్మోత్సవాలు ఈనెల 23 నుండి 27వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందని తెల్పారు.అందుకు కావలసిన పనులు చక చకగా నిర్వహిస్తున్నట్టు తెల్పారు.ఈ కార్యక్రమములో కళ్యాణ్ బాల్ నర్సయ్య,మేకల బాల నరసింహ,హనుమంతు తదితరులు పాల్గోన్నారు.

# హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న చాడ కిషన్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల గొండ పట్టణంలోని పాతబస్తీ హను మాన్ నగర్‌లో 18 అడుగుల ఏకశీల హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్య క్రమంలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడా కిషన్ రెడ్డి. ఆ భగవంతుని దీవెనలతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకు న్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నరసింహ, వెంకటాచారి, కర్నాటి మల్లేష్, కంచర్ల శ్రవణ్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనీ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యల పై మండిపడ్డ బడుగుల



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : కేసిఆర్ నల్లగొండకు రావాలంటే ముక్కు నేలకు రాసి రావాలనే కోమటిరెడ్డి వ్యాఖ్యలు ఆయన అవివేకానికి నిదర్శనమని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. ఎప్పుడు ఏమిమాట్లాడతావో తెలియని నీకు శ్రీశైలం సొరంగ మార్గానికి టెక్నాలజీ ఉపయోగించి సంవత్సరాల తరబడి పని జరిగే విదంగా ఒప్పందం చేసుకుంది కాంగ్రెస్ పార్టీ హయంలోనేని, ఇప్పుడు తప్పు కేసిఆర్ మీదకు నెట్టివేయడమేమిటని విమర్శించారు. ఇక నీ మాయ మాటలు నమ్మి ఓట్లేసిన జనం నిన్ను చీదరించుకొనే రోజు దగ్గరలోనే ఉన్నదని అవగాహన లేకుండా ప్రధాని మోదీకి కృష్ణా ప్రాజెక్టులను అప్పజెప్పారని ఇందువల్ల కృష్ణా బేసిన్‌లోని తెలంగాణ రైతులు తీవ్రంగా నష్ట పోతారని ఈ విషయమై రైతులను జాగ్రత్త పరచడానికి నల్లగొండలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తే అడ్డంకులు సృష్టించడానికి ప్రయత్నిస్తే తొక్కుకుంటూ వెళ్తామన్నారు. 20 ఏండ్లు ఎమ్మెల్యేగా నల్లగొండను అభివృద్ధి చేయలేపోయిన నీవు ఏ ముఖం పెట్టుకొని కెసిఆర్‌ను విమర్శిస్తున్నావని వారు విమర్శించారు. నీవు చేయలేని అభివృద్ధి పనులను భూపాల్ రెడ్డి స్వల్ప వ్యవదిలోనే చేసి చూపించారాని, మెడికల్ కాలేజ్, ఐటీ టవర్, నాగార్జున కళాశాల పునర్నిర్మాణం, విశాలమైన రోడ్లు ఇలా 1300 కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేసారని, ఇకనైనా మాయమాటలు, మోసపు చేతలు మానుకుని నల్లగొండ అభివృద్ధి పై దృష్టి పెట్టాలని కోరారు. అంతకు ముందు వారు కెసిఆర్ బహిరంగ సభ స్థలిని పరిశీలించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, సీనియర్ నాయకులు సింగం రామ్మోహన్, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కార్యదర్శి సంధినేని జనార్దన్ రావు, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస రెడ్డి తదితరులు వెంట ఉన్నారు.

# వాసవి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ధాన్యాల రోడ్డులో గల వాసవి మాత కన్యకా పరమేశ్వరి మాత ఆలయంలో ఆర్య వైశ్యుల సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవమైన వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వాసవీ మాత ఆలయంలో ఆలయ కమిటీ, ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా లలితా, విష్ణు సహస్ర నామాలు, గీతాపారాయణం, గాయత్రి యజ్ఞం తదితర పూజలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు ఊరె జనార్ధన్, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి గౌరు వెంకటేశ్వర్లు, కోశాధికారి చందా ధనుంజయ్య, రాచమళ్ళ నర్సింహ, తేరటిపల్లి బుచ్చిరాములు, పాంపాటి శ్రీధర్, మిర్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యమున మినరల్ ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం

## ఎంపీపీ దూదిపాల రేఖ





కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి పట్టణానికి యమున మినరల్ ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంటును వస్కుల బక్కలయ్య ఏర్పాటు చేయగా ఆ ప్లాంట్‌ను కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ తమ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దూదిపాల రేఖ మాట్లాడుతూ ప్రజలకు సురక్షితమైన మంచినీటి సరఫరా చేయాలన్న మంచి ఉద్దేశంతో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసిన వస్కుల బక్కలయ్యను తాను అభినందిస్తున్నాను అన్నారు. కొండమల్లేపల్లి మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, కాసర్ల వేంకటేశ్వర్లు, బూడిద మలేష్ యాదవ్, రామవత్ జగన్ నాయక్, గంధం సురేష్, లాలూ నాయక్, వెంకటయ్య, శ్రీను, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక, కర్షకుల పక్షాన పోరాడేది ఎర్రజెండాలే

## జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్

నాగారం, మేజర్‌న్యూస్ః కార్మికుల, కర్షకుల పక్షాన పోరాడేది ఎర్ర జెండాలేనని సీపీఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ అన్నారు. నాగారం మండలం డి.కొత్తపల్లి గ్రామంలో ఆదివారం యానాల చంద్రరెడ్డి 41 వ వర్ధంతి సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యానాల చంద్రారెడ్డి పీడిత ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు చేసి కార్మికులకు, కర్షకులకు అండగనిలిచారన్నారు. వారి ఆశలను సాధించాలని, అసమానలతను, అంతరాలు లేని సమాజం కొరకు పేదల పక్షాన పోరాడాలని అన్నారు. అదే విధంగా కేంద్రంలో మోడీ ప్రభుత్వం, ప్రభుత్వ సంపదను ప్రైవేటు పరం చేస్తూ, కుల, మతాలను అడ్డుపెట్టుకొని నీచరాజకీయాలు చేస్తూ, వ్యవసాయ రంగాన్ని చిన్న చూపు చూస్తూ, విద్యా వ్యవస్థను పక్కన పెడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. వీటికి వ్యతిరేకంగా 16న బీజేపీ వ్యతిరేక పార్టీలతో కలిసి బంద్‌లో పాల్గొనాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు పలువురు నాయకులు సీపీఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ) పార్టీలో చేరారు. చేరిన వారిలో దీగోజు వీరాచారి, కూతాటి లింగయ్య, ఏ. నాగరాజు,కాత నరేష్, పెరుమాండ్ల జానీ ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గంటా నాగయ్య, యానాల సుధాకర్ రెడ్డి, ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు సంపేట కాశయ్య, పీడీఎస్యూ రాష్ట్ర ఉపాధ్యాక్షులు కిరణ్, కో ఆప్షన్ మెంబర్ బడేమియా, గ్రామ కార్యదర్శి కదారి సైదులు తదితర గ్రామ నాయకులు, యువకులు పాల్గొన్నారు.



# సిఎం చిత్రపటానికి పాలాభిషేకం



భువనగిరి మేజర్‌న్యూస్‌:1976లో అప్పటి స్వర్గీయ భారత ప్రదాని ఇందిరా గాంధీ లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చి ,అడవి హక్కును కల్పించి,తమకు గౌరవాన్ని ఇచ్చారని జిల్లా కాంగ్రేస్ యస్‌టీ సెల్ చైర్మన్ రాంజీ నాయక్ తెల్పారు.ఈ సందర్భంగా తమ ఆరాధ్యదైవం అయిన సద్గురు సేవాలాల్ మహరాజ్ జయంతి పిబ్రవరి-15వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఐచ్చిన,ఆప్షనల్ లీవుగా ప్రకటించిన సందర్భంగా కృతజ్ఞతగా భువనగిరి పట్టణంలో జిల్లా కాంగ్రేస్ ఎస్టీ సెల్ కమీటి ఆద్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా రాంజీ నాయక్ మాటలాడుతు తెలంగాణ రాష్ట్రంలో గత 9 సంవత్సరాల నుండి మహరాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని పోరాటాలను నిర్వహిస్తున్నామనిచకాని కేవలం కాంగ్రేస్ పార్టీ సూవాలాల్ సేవలను గుర్తించి ప్రకటించడం గొప్ప చర్య అని అన్నారు.అందుకు సహకరించాన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,సీతక్క,మాజీ ఎంఎల్‌సీ రాముల్ నాయక్,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డికి ధన్యవాదంలు తెల్పారు.ఈ కార్యక్రములో రాష్ట్ర ఉపాధ్యక్షులు రాములు నాయక్,జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ శ్రీను నాయక్,మధు నాయక్,లాలూ నాయక్,శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గోన్నారు.

**చౌటుప్పల్ :** చౌటుప్పల పట్టణ కేంద్రంలోని లక్కారం కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో



ఫిబ్రవరి 15న సంతు శ్రీ సేవాలాల్‌నాయక్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా సెలవు దినంగా ప్రకటించడంతోటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రోడ్డు రవాణా, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలకు మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు పబ్బురాజుగౌడ్, ఉబ్బు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపల్ టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు కలిసి ఆదివారం చౌటుప్పల్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాలాభిషేకం చేశారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి(1991-1992) విద్యనభ్యసించిన విద్యార్థులు ఆదివారం గుండ్ల సింగారం కేటీఆర్ ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 32 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత కలుసుకోవడం అందరూ ఒక్కచోట కలుసుకునే ఏర్పాటు చేయడం అభినందనీయమని అలనాటి ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఆనాటి విద్యార్థులు గత స్మృతులను గుర్తు చేసుకొ న్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు య.జాన్, మల్లయ్య, మస్తాన్ జగదీష్ దామోదర్ రామచంద్రయ్య పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# యాదాద్రి కొండపైకి ఆటోలను అనుమతించిన విప్

## ఈఎన్‌సి గణపతి రెడ్డి పై మండిపడ్డ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ : యాదాద్రి ఆలయ నిర్మాణ పనుల్లో ఈ ఎన్సీ గణపతి రెడ్డి అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదాద్రి ఆలయ నిర్మాణ పనులపై జ్యూడిషియల్ విచారణకు ప్రభుత్వాన్ని కోరుతాం అన్నారు. యాదాద్రి ఆలయ కొండపైకి ఆటోలను జెండా ఊపి అనుమతించారు. ఆలయ పునర్నిర్మాణం కారణంగా రెండు సంవత్సరాలు గత ప్రభుత్వం ఆటోలను అనుమతి నిరాకరించడంతో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు కొండపైకి ఆటోలను అనుమతించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన బీర్ల ఐలయ్య ఆలయ అభివృద్ధి పేరుతో గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ నాయకులు దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. మాజీ స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత, కల్వకుంట్ల కవిత, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి కమిషన్లు దండుకున్నారని ఆరోపించారు. యాదగిరిగుట్టలో నిర్మించే మెడికల్ కాలేజీ కొడంగల్‌కి తరలిస్తున్నారని మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, బూడిద బిక్షమయ్య తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. మెడికల్ కాలేజీ ఎక్కడికి వెల్లాదని యాదాద్రి లోనే నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జెండగే, డీసీపీ రాజేష్ చంద్ర, యాదాద్రి మున్సిపల్ చైర్ పర్సన్ సుధా హేమేందర్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, ఆలయ ఈవో ఎం.రామకృష్ణారావు, అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు బండ్రు శోభారాణి, మాజీ ఉపసర్పంచ్ భరత్ గౌడ్, ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్, ఆలయ అధికారులు, పోలీసు అధికారులు, రాజకీయ నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో విశేష పూజలు

## యాదాద్రిలో భక్తుల రద్దీ

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి సన్నిధిలో ఆదివారం సెలవు దినం కావడంతో యాదాద్రి ఆలయ సన్నిధిలో భక్తులరద్దీ పెరిగింది.వేకువ జామున ఉదయాన్నే స్వామివారి దర్శనానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయానికి భక్తుల రద్దీ పెరగడంతో స్వామి వారి ధర్మ దర్శనంకు 2గంటల సమయం ప్రత్యేక ప్రవేశ దర్శనంకి ఒక గంట సమయంపడుతోంది. క్షేత్ర పరిసరాలు భక్తుల సందడి కనిపిస్తుంది. దర్శన క్యూలైన్లు, ఆలయ మాఢ వీధుల్లు, కళ్యాణకట్ట, పుష్కరిణి, కొండపైబస్టాండ్, వ్రత మండపం ఘాట్ రోడ్డు వెంట భక్తులతో కిటకిటలాడుతున్నవి.. ఆలయంలో హెూమం, స్వామివారి నిత్య కళ్యాణం పర్వంలో సువర్ణ పుష్పార్చన, వేద ఆశీర్వచనంలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆదివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 53,48,668. చెరుకూరి శలేంద్ర రాధిక దంపతులు అమెరికా వాస్తవ్యులు ఆదివారం శ్రీ స్వామివారికి రెండు వెండి కలశాలను కార్యనిర్వాహణాధికారి, ఆలయ ఏఈఓ కు అందజేయడం జరిగింది.



# చలో నల్లగొండ సభను విజయవంతం చేయాలి

## - నాగరాజు రెడ్డి



చిట్యాల, మేజర్‌న్యూస్ : తెలంగాణలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణ నదిపై ఉన్న శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులను కేఆర్ఎంబీ కి అప్పగించడాన్ని నిరసిస్తూ బిఆర్ ఎస్ పార్టీ అధ్వర్యంలో నిర్వహిస్తున్న చలో నల్లగొండ బహిరంగ సభను విజయవంతం చేయాలని చిట్యాల మండల బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ తుమ్మల నాగరాజు రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించి తెలంగాణకు తీరని అన్యాయం చేసినందున మళ్లీ మన నీళ్ల కోసం మనం పోరాటం చేయాల్సిన సమయం వచ్చిందని కావున ఈనెల 13 తారీకున బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చలో నల్లగొండ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొంటారని కావున ఉమ్మడి నల్గొండ పార్టీ నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఆర్థిక సహాయం అందజేత



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో ఇటీవల రొడ్డు ప్రమాదంలో మరణించిన కాంగ్రెస్ కార్యకర్త మర్రి శ్రీధర్ కుటుంబానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పంపించిన పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొనేటి యాదగిరి గ్రామ శాఖ అధ్యక్షుడు చెరకు సైదులు, సోషల్ మీడియా ఇంచార్జ్ పట్ల జనార్ధన్, పందుల గోపాల్, కురుపటి లింగయ్య, మేడబొయున శ్రీనివాస్, గంగాపురం వెంకన్న, మర్రి శ్రీకాంత్, మర్రి సత్తయ్య, పరమేషం తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వశక్తితో ఎదగాలి

## - మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తూ స్వశక్తితో స్వయం ఉపాధిలో రాణించాలని చౌటుప్పల్ మున్సిపల్ ఛైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 13వ వార్డులో ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన టీకింగ్స్‌ను మున్సిపల్ ఛైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా టీ కింగ్స్ యజమాని ఎడవెల్లి స్వామి మున్సిపల్ చైర్మన్ ఘనంగా సన్మానించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ యువత స్వయం ఉపాధితో రాణించాలని అందుకు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బారాజుగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసెనారెడ్డి, కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, నాయకులుసందగల్ల సతీష్ గౌడ్, రాచకొండ భార్గవ్, బక్క శ్రీనాథ్, గుండు మల్లయ్య, బొబ్బిల్ల మురళి, గౌస్ పాషా, ఆవుల ఎసు, ఊదరి నర్సింహ, రవి, శ్యామ్, తిగుల్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# నడిగూడేం ఎస్ఐగా అజయ్ కుమార్



నడిగూడేం, మేజర్‌న్యూస్ : నడిగూడేం మండల ఎస్ఐగా అజయ్ కుమార్ బదిలీ పై వచ్చారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ ఏడుకొండలు ఇటీవల బదిలీ పై తుంగతూర్తి బదిలీ కాగా ఏర్పడ్డ ఖాళీలో ఆయన బదిలీ ఉత్తర్వులుపొందారు. ఈ సంధర్బంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో అందరి సహకారం తో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.

# గ్రూఫ్-4 ఫలితాల్లో జిల్లా వాసికి మూడో ర్యాంకు



శాలిగౌరారం, మేజర్‌న్యూస్: నిరుద్యోగులు ఎంతగానో ఎదురుచూస్తున్న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషనర్ గ్రూప్-4 మెరిట్ జాబితా విడుదలైంది. ఈ ఫలితాల్లో శాలిగౌరారం మండలం మాదాపురం కలాన్ గ్రామానికి చెందిన జేరిపోతుల సంతోష్ కుమార్ రాష్ట్ర స్థాయిలో 75 ర్యాంకు నల్లగొండ జిల్లా స్థాయిలో మూడో ర్యాంకు సాధించి సత్తా చాటారు. నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం మాదాపురం కలాన్ కు చెందిన జెరిపోతుల మల్లయ్య-సుజాత దంపతుల కుమారుడు సంతోష్ రాష్ట్ర స్థాయిలో 75వ ర్యాంకు సాధించి అందరి నోట శభాష్ అనిపించుకున్నారు. 300 మార్కులకు 230.59 మార్కులు తెచ్చుకునొని ఈ ఘనత సాధించారు. బాసర ట్రిబుల్ ఐటిలో బీటెక్, జేఎన్‌టియు హైదరాబాద్‌లో ఎంటెక్ పూర్తి చేసిన జేరిపోతుల సంతోష్ ఏడాది పాటు పట్టుదలగా చదివి ఉద్యోగం ఎంపికకు ముందు వరుసలో నిలిచారు. స్వయంగా నోట్స్ తయారు చేసుకొని ప్రణాళిక బద్ధంగా సన్నద్దమైనట్లు వివరించారు.

# వైష్ణవి ఆత్మహత్య పై విచారణ జరిపి, కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

## భాషిపంగు సునీల్ జిల్లా కార్యదర్శి



చివ్వెంల, మేజర్‌న్యూస్ : జిల్లా కేంద్రంలోని ఇమాంపేట గురుకుల కళాశాలలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం. విద్యార్థుల మరణాలపై తక్షణమే విచారణ జరిపించాలని ప్రజాతంత్ర విద్యార్థి ఆదివారం డిమాండ్ చేశారు. వరుస సంఘటనలు జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు సీరియస్‌గా తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఎన్నో ఆశలతో విద్యాలయాలకు అడుగుపెడుతున్న విద్యార్థులు విగత జీవులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని వైష్ణవిని హత్య చేసినట్టుగా కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. తక్షణమే విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కుటుంబాన్ని ఆదుకోవాలని సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో విద్యార్థులకు భద్రత కోల్పోయిందన్నారు.

# ఎమ్మెల్సీ వస్తుందని దీమా వ్యక్తం చేస్తున్న డీసీసీ అధ్యక్షుడు



మిర్యాలగూడ, మేజర్‌న్యూస్: రాజకీయ ప్రస్థానం తండ్రి వీర్య నాయక్ క్యాస్ట్ లంబాడి,వృత్తి అగ్రికల్చర్ గ్రామం కేతవత్ తండా దిలావర్ పూర్ పోస్ట్ దామరచర్ల మండలం పొలిటికల్ బ్యాగ్ గ్రౌండ్ వర్కిడ్ అస్ మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ 1998 టూ 2001. కాంగ్రెస్ పార్టీ జడ్పిటీసీ గా 2001లో జనరల్ సీట్ దామరచర్ల నుండీ గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీపీగా జనరల్ సీట లో 2006 లో గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ నుండి 2006 నుండి 2011 వరకు బ్లాక్ కాంగ్రెస్ దామరచర్ల ప్రెసిడెంట్ గా పనిచేశారు. తిరిగి 2019 వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ఎన్నికైన కేతవత్ శంకర్ నాయక్. తరువాత నల్లగొండ జిల్లా ప్లానింగ్ కమిటీ మెంబర్ గా కూడా చేశారు. ప్రస్తుత మళ్ళీ కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడుగా రెండవ సారి పని చేస్తున్నారు.కేతవత్ శంకర్ నాయక్ తండ్రి వీర్య నాయక్ కాంగ్రెస్ పార్టీ దిలవర్ పూర్ సర్పంచ్ గా పనిచేశారు. అడవిదేవులపల్లి దామరచర్ల మండల కేంద్రాల్లో కేతవత్ శంకర్ నాయక్ అంటే ప్రతి ఒక్కరికి బాగా తెలుసు ఆపదలో ఉన్నామంటే సహాయం చేసే మనసున్న వ్యక్తి, కాంగ్రెస్‌పార్టీ జిల్లా కమిటీ లలో చాలా యాక్టివ్ గా వుండేవారు. మాజీ సిఎల్‌పి నేత కుందూరు జానా రెడ్డి ఆత్మీయ మిత్రుడు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు చాలా సన్నిహితుడు, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నుండీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యం వరకు కాంగ్రెస్ పార్టీ ఏ పిలుపు నిచ్చిన భారీగా జనాన్ని కాంగ్రెస్ కార్యకర్తలను తీసుకెళ్ళేవారు. మునుగోడు ఎన్నికలు దగ్గర ఉండి వర్కింగ్ చేశారు. ఈ సారి అయినా తనకు మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ టికెట్ తనకు కేటాయించాలని తనకు ఎమ్మెల్సీ టికెట్ వస్తుందని దీమా వ్యక్తం చేశారు.

## హనుమాన్‌నగర్ అభయాంజనేయస్వామి

# దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

*నల్లగొండ జిల్లా బ్యూరో*





ఆదివారం ఆయన హనుమాన్‌నగర్‌లోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన 18 అడుగుల అభయాంజనేయ స్వామి భారీ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలనిక ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అనంతరం మంత్రి మాట్లాడతూ ప్రదాన రహదారి నుండి అభయాంజనేయ స్వామి దేవాలయం వరకు రావడానికి రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, గాలి గోపురం నిర్మాణానికి సైతం తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. 18 అడుగుల భారీ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని తన చేతుల మీదుగా ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఆర్డిఓ రవి తరితరులు హాజరయ్యారు.

# బాలికల మృతి పై ప్రభుత్వం వెంటనే స్పందించాలి

## రాష్ట్ర కో కన్వీనర్ భిక్షం నాయక్

చివ్వెంల, మేజర్‌న్యూస్: జిల్లా కేంద్రంలో ని ఇమాంపేట ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ఇంటర్ రెండం సంవత్సరం చదువుతున్న విద్యార్థిని వైష్ణవి హాస్టల్ గదిలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటనలో ఆ గురుకులం ప్రిన్సిపల్ ను వెంటనే ఉద్యోగం నుంచి తొలగించి సమగ్ర విచారణ జరిపి విద్యార్థిని కుటుంబానికి కోటి రూపాయల ఆర్థిక సాయం కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కారణాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి తగు మా పిల్లల ప్రాణాలకు గ్యారెంటీలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదివారం డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పాలనలో విద్యా వ్యవస్థను సమూల మార్పులు చేయాలని విజ్ఞప్తి చేస్తూ



ఇప్పటివరకు విద్యా వ్యవస్థ సర్వ నాశనమైనది విద్యాయ వ్యవస్థలో, విద్యాలయాల్లో రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక జిల్లా జడ్జిలతో అన్ని గురుకులాలు ఆశ్రమ పాఠశాలలు, బాలికల విద్యాలయాలలో ఓత్రీ మెన్ కమిటీ ఏర్పాటు చేసి నిర్వహణలో లోపాలు, వాస్తవ విషయాలు మౌళిక సదుపాయాలు కల్పనా... పిల్లల యొక్క సాదక బాధలను తెలుసుకోవాలని రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి ఆత్మహత్యలు, ఘటనలు మరోకసారి జరగకుండా ఈ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటి తరపున డిమాండ్ చేస్తున్నాము. ఎస్సీ గురుకులం ఇమాంపేట మొన్న యాదాద్రి లో ఇద్దరు ఎస్సీ హాస్టల్ లో బాలికలు మృతి చెందడం గతములో ఇంకా పలు చోట్ల రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు జరిగాయి. ఎంక్వయిరీ చేసి తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో బాలునాయక్, సక్కునాయక్, రాంబాబు, వీరన్న, రమేష్ పాల్గొన్నారు.

# మూఢత్వానికి పరాకాష్ట

నల్గొండ, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీకి చెందిన భోపాల్ ఎంపీ సాధ్వీ ప్రజ్ఞాసింగ్ ఠాకూర్ మళ్లీ రెచ్చిపోయారు. అజ్ఞానాన్ని, అశాస్త్రీయతను, మూఢనమ్మకాలను, అబద్ధాలనూ ప్రచారం చేయడంలో పేరు గాంచిన ప్రజ్ఞాసింగ్ ఇప్పుడు చేతబడులపై పడ్డారు. ఇటీవల మరణించిన తమ పార్టీనేతలు అరుణ్‌జైట్లీ, సుష్మస్వరాజ్‌లు ప్రతిపక్షాలు చేసిన చేతబడుల కారణంగానే చనిపోయారని ఆమె శెలవిచ్చారు. సోమవారం భోపాల్‌లో జరిగిన జైట్లీ సంతాపసభలో ఆమె మాట్లాడుతూ "మీరు నమ్మండి.. నమ్మకపోండి.. నేను చెప్పింది నిజం.. జరిగిందదే.. ప్రతిపక్షాల చేతబడుల కారణంగానే జైట్లీ, సుష్మలు మరణించారు' అని స్పష్టం చేశారు. తాను పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఉండగానే ఓ సాధువు "చెడుకాలం రాబోతున్నందున జాగ్రత్తగా ఉండాలని" హెచ్చరించారనీ, అయితే తాను ఆవిషయం మరచిపోయాననీ జైట్లీ, సుష్మ మరణాల తరువాత స్వామీజీ చెప్పిన సంగతి తనకు గుర్తుకొచ్చిందనీ ప్రజ్ఞా చెప్పుకొచ్చారు. ఇలాంటి అసత్యాలను, మూఢనమ్మకాలను ప్రచారం చేయడం ప్రజ్ఞాకు కొత్తేమీ కాదు. తన ఎన్నికల ప్రచార సమయంలోనే ఆమె "మాలేగావ్ పేలుళ్ల కేసులో నన్ను అరెస్టు చేసిన ఏటీఎఫ్ చీఫ్ హేమంత్ కర్కరే నా శాపంతోనే మరణించారు" అన్నారు. ఆమె మాటలపై అప్పుడు దేశ వ్యాప్తంగా పెద్ద దుమారం రేగినా, ఆమె తీరు మాత్రం మారలేదు.. అయినా, ఇలా మూఢనమ్మకాలను ప్రచారం చేయడం, అందునా ఓ అత్యున్నత చట్టసభకు చెందిన ప్రజాప్రతినిధిగా ఈ ప్రచారం చేయడం రాజ్యాంగ వ్యతిరేకం, చట్టవిరుద్ధమని తెలిసినా బిజేపీ ఆమెపై ఎలాంటి చర్యా తీసుకోవడం లేదు. ప్రభుత్వం కూడా ఆమె నోటికి అడ్డుకట్ట వేయడం లేదు. పైపెచ్చు ప్రజ్ఞాసింగ్ సహచర ఎంపీ సాక్షి మహరాజ్ లాంటి వాళ్ళు ఆమెను బహిరంగంగా వెనకేసుకు వస్తున్నారు. ప్రోత్సహిస్తున్నారు. జేజేలు పలుకుతున్నారు.

ఈ మూఢత్వం కేవలం వ్యక్తులకు మాత్రమే పరిమితమైనది కాదు. వాస్తవానికి కమలనాథుల భావజాలమే అశాస్త్రీయతపై ఆధారపడినది. బీజేపీ ప్రచారం చేసే భావజాలంలో శాస్త్రీయత మచ్చుకైనా కనిపించదు. ఆ అశాస్త్రీయ భావజాలాన్ని మనస్ఫూర్తిగా నమ్ముతున్నారు కాబట్టే ప్రధాని మోడీ సైతం "మనకు ప్లాస్టిక్ సర్జరీ పురాణకాలంలోనే ఉంది. కాబట్టే గణేశుడికి ఏనుగు తలను అద్భుతంగా అతికించడం జరిగింది" అని పబ్లిక్‌గా ప్రవచించారు. ఒక ప్రజాస్వామ్య దేశపు ప్రధాని ఇంత అశాస్త్రీయతను ప్రచారం చేయడాన్ని చూసి ప్రపంచమే విస్తుపోయింది. అయినా బీజేపీ మోడీనే వెనకేసుకు వచ్చింది. ఆ బాటనే నడుస్తోంది. సాక్షాత్తూ దేశ ప్రధానే అలా మాట్లాడటం చూసి ప్రజ్ఞాసింగ్ లాంటి వారు మరింతగా రెచ్చిపోతున్నారు. పచ్చి అబద్ధాలను, మూఢనమ్మకాలను ప్రచారంలో పెడుతున్నారు.

మూఢత్వాన్ని నమ్మడం మూర్ఖత్వం. మూఢత్వాన్ని ప్రచారం చేయడం నేరం. నేరస్వభావులు మాత్రమే ఈ పని చేస్తారు. ప్రజలను మూఢత్వంలో ముంచి మత మనుగడ సాగించుకునేందుకు ఆరాటపడతారు. ఇప్పుడు కమలనాథులు ఆపనే చేస్తున్నారు. అబద్ధాలతో, అభూత కల్పనలతో, అశాస్త్రీయతతో ప్రజలను మభ్యపెట్టి, మాయచేసి, ఆశపెట్టి, భయపెట్టి తమ వెనకాల సమీకరించుకుంటున్నారు. అలా సమీకరించుకున్న జనాన్ని ఓట్లుగా మార్చుకుని రాజ్యమేలుతున్నారు. పాలకులు ఎవరైనా హేతుబద్ధ భావజాలాన్ని ప్రచారం చేయాలని రాజ్యాంగం నిర్ధేశిస్తున్నా, మూఢ నమ్మకాలను ప్రచార చేయడం నేరమని చట్టం స్పష్టం చేస్తున్నా మోడీ నుంచి ప్రజ్ఞాసింగ్ వరకు కమలనాథులంతా ఎందుకిలా ప్రవర్తిస్తున్నారు. ఎందుకంటే ప్రజల దృాఎష్టిని, ఆలోచనలనూ ప్రక్కదారి పట్టించేందుకు. భారత ఆర్థిక వ్యవస్థను ప్రయివేట్, విదేశీ బహుళజాతి సంస్థల చేతుల్లో పెడుతున్న కారణంగా నేడు ప్రజలలో ఆకలి, అశాంతి పెరిగిపోతున్నాయి. ప్రజల ఆలోచనలను ఆవైపు నుంచి మళ్లించకుంటే వాళ్ళు తిరగబడడం ఖాయం. అప్పుడు మొదటికే మోసమొస్తుంది. ప్రజల ఆలోచనలను మొద్దుబార్చేందకు, దారితప్పించేందు మూఢత్వమే మేలైన మార్గం. అందుకే ఆ మార్గాన్ని ఎంచుకున్నారు. అవును! ఇదంతా ఎవరో ప్రజ్ఞాసింగ్ లాంటి కొందరు వ్యక్తులు చేస్తున్న నేరం కాదు. ఇదొక వ్యవస్థీకృాఎత నేరం. చాలా పద్ధతిగా, పకడ్బందీగా, జాగ్రత్తగా, సంస్థాగతంగా చేస్తున్న వ్యవస్థీకృాఎతం నేరం. ఇందులో ప్రజ్ఞా సింగ్ లాంటి వాళ్ళు తెరముందటి పాత్రధారులు.

# 8వ సారి ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్‌గా బాకీ తరుణ్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయం నందు నల్గొండ జిల్లా కొండారం గ్రామం గ్రామానికి చెందిన బాకీ తరుణ్‌ను 8వ సారి ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బాకీ తరుణ్ రాష్ట్ర కోఆర్డినేటర్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్‌కి జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులతో కలిసి సంఘం అభివృద్ధికి తోడ్పడుతానని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి సమస్యలపై పోరాటం చేస్తూ ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదలకై కృషి చేస్తానని నిరుపేద విద్యార్థుల అభ్యున్నతికై హాస్టల్ సమస్యల పైన పోరాటం చేస్తానని తెలిపారు.

# ఈ నెల 13న జరిగే ఛలో నల్లగొండ భారీ బహిరంగ సభ



కనగల్, మేజర్‌న్యూస్ ః ఈ నెల 13న జరిగే భారీ బహిరంగ సభకు కనగల్ మండలం నుండి ప్రతి ఒక్క రైతు క దిలి వచ్చి సభను విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని యాదయ్య ఆదివారం గౌడ్ ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఎంపీపీ ఎస్కే కరీం పాషా, సర్పంచ్ల ఫోరం అధ్యలు కడారి కృష్ణయ్య, మండల సీనియర్ నాయకులు ఎర్రమాద వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ నామ కౌసల్య నగేష్, సర్పంచ్ చెనగోని అంజమ్మ రామ చంద్రు, మండల యూత్ ప్రెసిడెంట్ చెనగోని నాగరాజు గౌడ్, బొమ్మగాని శంకర్, చెనగోని రమేష్, చెనగోని సైదులు, ముత్తయ్య, చెనగోని భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# శీలా బలరాంకు నివాళులు అర్పించిన చెరుపల్లి

చిట్యాల, మేజర్‌న్యూస్ : వట్టిమర్తి గ్రామ సిపిఎం సీనియర్ నాయకులు శీలా బలరాం (92) అకాల మరణం పట్ల ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన చిట్యాల లో ఆదివారం నాడు బలరాం మృతదేహం దేహం పై ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా సీతారాములు మాట్లాడుతూ వట్టిమర్తి గ్రామంలో అమరజీవి నర్రా రాఘవరెడ్డి సలహా మేరకు సిపిఎం అభివృద్ధికి బలరాం చేసిన కృషి మరువలేనిదని అన్నారు. అనంతరం బలరాం కుటుంబ సభ్యులను సీతారాములు ఓదార్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, సీనియర్ నాయకులు రాచమళ్ళ రాంచంద్రం, మండల నాయకులు రాచకొండ శ్యాం సుందర్, శీలా రాజయ్య,చిట్యాల సింగిల్ విండో మాజీ చైర్మన్ నర్రా మోహన్ రెడ్డి, సిపిఎం నాయకులు నారబోయిన శ్రీనివాసులు,బూరుగు విజయకుమార్, చింతపల్లి కృష్ణయ్య,సిరిపంగి యాదయ్య, రమేష్, పర్నె లక్ష్మమ్మ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



### స్వర్గీయ నందమూరి తారకరామారావుకి

# భారతరత్న ప్రకటించాలి

### - దేప శ్యాంసుందర్ ముదిరాజ్ నందమూరి యువసేన రాష్ట్ర నాయకులు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ఎందరో మహానుభావులకు, మహా నాయకులకు భారత రత్న ఇస్తున్న తరుణంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రాజ్యాధికారాన్ని పంచి దేశంలో మొదటిసారి మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కలిపించి తెలుగు వారి ఖ్యాతిని ఆత్మ గౌరవాన్ని భారత దేశ నలుమూలలకు చాటి చెప్పిన మహానటులు, మహా నాయకులు స్వర్గీయ నందమూరి తారకరామారావుకి భారతరత్న ఇచ్చి గౌరవించాలని దేప శ్యాంసుందర్ ముదిరాజ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్ మాట్లాడుతూ భారతజాతి గర్వించదగిన రాజకీయ నాయకులు, మహెూన్నతమైన వ్యక్తి తెలుగువారి ఆత్మగౌరవం నింపిన తెలుగు వారి ఆరాధ్యదైవం స్వర్గీయ నందమూరి తారకరామారావు రాజకీయంగా అనేక సంస్కరణలు చేసి, చలనచిత్ర రంగం, రాజకీయ రంగంలో ఆయన చేసిన సేవలను కేంద్రప్రభుత్వం తక్షణమే గుర్తించి ఆ మహనీయునికి "భారతరత్న" ఇవ్వాలని కోరుతూ భారతరత్న వంటి అత్యున్నత అవార్డుల విషయంలో రాజకీయాల ప్రమేయం ఉండక పోవచ్చు కానీ, తెలుగుజాతి గౌరవ ప్రతీక పీవీ నరసింహారావుని వరించిన పురస్కారం.. ఆత్మగౌరవ విజయకేతనమైన పద్మశ్రీ ఎన్టీఆర్ కి కూడా ప్రకటించి ఉంటే తెలుగు ప్రజానీకం యావత్తు మరింత పులకించిపోయేదన్నది తిరుగులేని వాస్తవం అని అన్నారు. ఈ అంశాన్ని జాతీయస్థాయికి తీసుకువెళ్ళగలిగే అవకాశం ఈ రోజున నిండుగా, మెండుగా కనబడుతోంది. ఈ బాధ్యతను భుజాలకెత్తుకుని, అందరి సంకల్పాన్ని సిద్ధింపజేసే ప్రయత్నం తప్పక జరిగి తీరగలదని త్రికరణశుద్ధిగా నమ్ముతున్నన్నారు.

# అర్హులైన పింఛన్ దారులను గుర్తించడంలో అధికారులు విఫలం

### - ఆర్టిఐ రక్షక టీం సభ్యులు రోశనగరి యాదయ్య




చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : అధికారులు గ్రామాలలోని అర్హులైన పింఛన్ దారులను గుర్తించడంలో విఫలం అయ్యారని ఆర్టిఐ రక్షక్ టీం సభ్యులు రోశనగరి యాదయ్య అన్నారు. యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలంలోని పీపల్ పహాడ్ గ్రామంలో ఆర్టీఐ రక్షక్ టీం రోశనగరి యాదయ్య, బుగ్గరాములు, పింఛన్ సమస్యలపై గ్రామస్తులను విచారణ చేయగా విస్తుపోయే నిజాలు బయటకు వచ్చాయి. అసలైన లబ్ధిదారులను గుర్తించి పింఛన్లు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన గ్రామ పాలకులు అధికా రులు పై చర్యలు తీసుకొని అసలైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరుతు న్నారు. ఈ సందర్భంగా ఆర్టిఐ రక్షా టీం సభ్యులు రోశనగరి యాదయ్య మాట్లాడు తూ పీపల్ పహాడ్ గ్రామంలోని గుండెబోయిన కేతమ్మకు 53 సంవత్సరాలు, 100 శాతం మానసిక వికలాంగురాలు, ఒంటరి మహిళ కూడా తనకు 200 రూపాయలు పింఛన్ ఉన్నపుడు 4 సంవత్సరాలు ఫించన్ అందుకుని గత 10 సంవత్సరాలుగా తనని గుర్తించి పింఛన్ ఇవ్వకపోవడం బాధకలిగించే విషయం అని అన్నారు. గ్రామంలో అసలైన లబ్ధిదారులు చాలా మంది ఉన్నట్లు తమ పరిశీలనలో గుర్తించడం జరిగిందని తెలిపారు.వారికి ఈ కొత్త ప్రభుత్వంలో ఫించన్లు మంజూరు చేయాలని ఆర్టీఐ రక్షక్ టీం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ రక్షక్ టీం సభ్యులు రోశనగరి యాదయ్య, బుగ్గరాములు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### యువత క్రీడా నైపుణ్యాన్ని పెంచుకుంటూ, క్రీడల్లో రాణించి

# దేశ ఔన్నత్యానికి పాటుపడాలి

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : యువత క్రీడా నైపుణ్యాన్ని పెంచుకుంటూ, క్రీడల్లో రాణించి దేశ ఔన్నత్యానికి పాటుపడాలని మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చౌటుప్పల మండలం ధర్మోజిగూడెంలో నిర్వహించినటువంటి వెస్ట్ చౌటుప్పల్ ప్రీమియం లీగ్-1 క్రికెట్‌లో పది రోజులుగా క్రికెట్ క్రీడాకారులు పాల్గొని విజేతగా నిలిచిన వారికి మొదటి బహుమతిగా లక్ష రూపాయలు, రెండవ బహుమతి 50,వేల రూపాయలను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డిలతో కలిసి వారి చేతుల మీదుగా ఆదివారం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తే శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని అన్నారు. క్రీడల్లో యువతను ప్రోత్సహించి వెస్ట్ చౌటుప్పల్ ప్రీమియం లీగ్ వన్ క్రికెట్ టోర్నమెంట్‌కు స్పాన్సర్‌గా వ్యవహరించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పబ్బు రాజు గౌడ్‌ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, వెస్ట్ చౌటుప్పల్ ప్రీమియం లీగ్-1 క్రికెట్ టోర్నమెంటు కార్యక్రమాన్ని నిర్వహించి స్పాన్సర్స్‌గా ముందుకు వచ్చిన లిదాత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజు గౌడ్, జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్,చౌటుప్పల్ టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, ఉబ్బు వెంకటయ్య, మోగుదాల రమేష్ గౌడ్, బొబ్బిళ్ళ మురళీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

### ప్రత్యేక అభిషేకాలు పూజలు

### మాల్ విటి.నగర్‌లో త్వరలో వాసవి భవన్ నిర్మాణం

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల వ్యాప్తంగా ఆర్యవైశ్యుల కుల దైవం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించారు. మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు వూరే లక్ష్మణ్, ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, మాజీ సర్పంచ్, జిల్లా నాయకులు కొండూరు. శ్రీదేవి శ్రీనివాస్, మాల్ పట్టణ అధ్యక్షుడు వాస శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ త్వరలోనే వాసవి భవన్‌కి శంకుస్థాపన చేస్తున్నట్లు దీనికి ఆర్యవైశ్యులు అందరూ సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు, వ్యాపారస్తులు తదితరులు ఉన్నారు.



## సేవాలాల్ మహరాజ్ జయంతి గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

### - సంతోష్ నాయక్



భువనగిరి, మేజర్‌న్యూస్ : సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ 285 జయంతి ఉత్సవాల సందర్భంగా ఆదివారం యాదాద్రిభువనగిరి జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి ఆద్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేతుల మీదగా గొడ పత్రికను ఆవిష్కరింప జేసారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు భూక్యా సంతోష్ నాయక్ మాటలాడుతు ముందుగా సేవాలాల్ జయంతిని సెలవు దినంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవత్ రెడ్డికి ధన్యవాదంలు తెల్పారు. దినిని అప్షనల్ హాలీడే కాకుండ సెలవు దినంగా రాబోయో రోజులలో ప్రకటించాలని కోరారు. అందుకు ఎమ్మెల్యే సెలవు దినంగా రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం ప్రకటించుటకు తాను కృషి చేస్తానని హమీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమములో రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంజీ నాయక్,నాయకులు రవి నాయక్,శ్రీహరి నాయక్,జిల్లా నాయక్ రమేష్ నాయక్,కిషన్ నాయక్,క్రాంతి నాయక్,శ్రీను నాయక్ పాల్గోన్నారు.

## మునగాల ఎస్.ఐగా అంజిరెడ్డి



మునగాల,మేజర్‌న్యూస్:మునగాల ఎస్ఐగా అంజి రెడ్డి బదిలీ ఉత్తర్వులు పొందారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐ లోకేష్ సూర్యాపేటకు బదిలీ కావడంతో ఏర్పడ్డ ఖాళీలో ఆయన నియామకం అయ్యారు. ఈ సంధర్భంగా అంజి రెడ్డి మాట్లాడుతూ మండలంలో అందరి సహాకారంతో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.

## నవ వధూవరులను ఆశీర్వదించిన మోహన్‌నాయక్



హాలియా, మేజర్‌న్యూస్ : వివాహ మహెూత్సవంలో పాల్గొని నవ వధూవరులను ఆశీర్వదించిన మోహన్ నాయక్. నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హీల్ కాలనీలోని కమ్మ సేవా సంఘం ఫంక్షన్ హాల్ నందు నేనావత్ బిచ్చు నాయక్(లేట్) అనసూయ దంపతుల కనిష్ట పుత్రిక నవ వధూవరులు అలివేలు శ్రావణ్ కుమార్‌ల వివాహ మహెూత్సవానికి హాజరై నవ వధూవరులను ఆశీర్వదించిన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాగార్జునసాగర్ పట్టణ అధ్యక్షులు రమావత్ మోహన్ నాయక్ ముఖ్య అతిథులుగా నందికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్ మంగత నాయక్, చంద్రయ్య, సైదా నాయక్,హనుమంతు, రంగ నాయక్,బద్య నాయక్,వెంకట్, మధుసూదన్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భూదేవి శ్రీదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయిబాబా గుడి చైర్మన్ మంచికంటి పావని ధనుంజయ గుప్తా 35వ పెళ్లిరోజు సందర్భంగా వారి స్వగృహంలో శ్రీ భూదేవి శ్రీదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి వందలాది మంది పాల్గొన్నారు. మంచికంటి. ధనుంజయ గుప్తా బంధువులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, వివిధ పార్టీల నాయకులు ఉన్నారు. పూజ అనంతరం కేక్ కటింగ్ చేశారు.

## సాగర్ సందర్శించిన డిప్యూటీ ఛీఫ్ ఎలక్షన్ ఆఫీసర్



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జున సాగర్‌ను ఆదివారం తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ ఎలక్షన్ ఆఫీసర్ అబ్దుల్ హమీద్ కుటుంబ సమేతంగా సందర్శించారు. శనివారం రాత్రి నాగార్జున సాగర్ లోని విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్న వీరికి నాగార్జున సాగర్ ప్రోటాకాల్ డిప్యూటీ తాసిల్దార్ శరత్చంద్ర, పెదవూర ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. ఆదివారం నాగార్జున సాగర్ డ్యాంను, గ్యాలరీలను సందర్శించిన అనంతరం నాగార్జున కొండ మ్యూజియం సందర్శించారు. ఆ తరువాత బుద్ధ వనాన్ని సందర్శించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జున సాగర్ విశేషాలను, నాగార్జుకొండ చారిత్రక వివరాలను, బుద్ధ వనం ప్రత్యేకతలను వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఈఓ మాట్లాడుతూ తాను చదువుకునే రోజులలో నాగార్జున సాగర్ సందర్శించాలని పాత రోజులను గుర్తు చేసుకున్నారు. బుద్ధవనం ప్రశాంతతకు నిలయముగా ఆకట్టుకునే విధంగా నిర్మించారని భవిష్యత్తులో చారిత్రాత్మకంగా నిలుస్తుందని అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కంకణాల వెంకట్ రెడ్డి

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గొడుకొండ్ల బిజే గార్డెన్‌లో జరిగిన కురంపల్లి గ్రామానికి చెందిన చెవిటి. నిరంజన్ నవ్య వివాహానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, చింతపల్లి ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు పూల యాదయ్య ముదిరాజ్, చంటి పాల్గొన్నారు.



# మహాలక్ష్మి పథకం కొందరికేనా..?

- పెన్‌పహాడ్ మండల మహిళలలకు అందని మహాలక్ష్మి
- బస్సులు రాని ఊర్లకు బస్సు షెల్టర్లు
- బస్సు సౌకర్యం కల్పించాలంటున్న మహిళామనులు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ వరంగల్ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు ప్రారంభించిన మహాలక్ష్మి పథకం వల్ల రాష్ట్రవ్యాప్తంగా మహిళలల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. కానీ మండలంలోని మూడు, నాలుగు గ్రామాలు మినహా మిగిలిన గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో 26 గ్రామలలోని ఏ గ్రామ మహిళలకు ఆ భాగ్యం కలగడం లేదు. పదేండ్ల క్రితం వరకు రోడ్డు సౌకర్యం సరిగా లేదనే సాకుతో ఆర్టీసీ అధికారులు గ్రామీణ ప్రాంతాలకు బస్సులు నడిపేవారు కాదు. కానీ, స్వరాష్ట్రం ఏర్పడ్డాక గత ప్రభుత్వ హయాంలో దాదాపుగా ప్రతి మారుమూల పల్లెకూ బీటీ రోడ్లు నిర్మించి రవాణా సౌకర్యాలను మెరుగుపర్చారు. కాగా మండలంలోని కొన్ని గ్రామాలకు మోడల్ స్కూల్ విద్యార్థుల కోసం కేవలం ఉదయం, సాయంత్రం మాత్రమే బస్సు అందుబాటులో ఉంటున్నది. పాఠశాలలకు సెలవులు ఉన్న రోజుల్లో ఒక్క బస్సు కూడా నడపడం లేదు. ఆయా రూట్లలో విద్యార్థులతోపాటు ప్రయాణికులు నిత్యం వందల సంఖ్యలో వివిధ పనుల కోసం మండల కేంద్రానికి, జిల్లా కేంద్రానికి, హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు వెళ్తుంటారు. గ్రామాల్లోకి ఆర్టీసీ బస్సులు అందుబాటులో లేకపోవడంతో ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. మహాలక్ష్మీ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఉచితంగా ప్రయాణిస్తుండగా, మండలవాసులు నేటికీ డబ్బులు చెల్లించి ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించాల్సి వస్తుందని దీంతో ఆర్థిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

**బస్సులు రాని ఊర్లకు బస్సు షెల్టర్లు**

మండలంలోని గాజులమల్కాపురం, చీదెళ్ళ, అనంతారం, తంగెళ్లగూడెం, బ్రిడ్జి అన్నారం లాంటి గ్రామాలకు అసలు బస్సు సౌకర్యం లేక పోగా గత ప్రభుత్వ హయంలో బస్సు షెల్టర్లును నిర్మించారు. బస్సులు రాని ఊర్లకు బస్సు షెల్టర్లు నిర్మించడంతో బస్సు షెల్టర్లు నిర్మాణం పూర్తయిన తర్వాత బస్సులు వస్తాయేమో అని తదితర గ్రామాల ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. కాని నిర్మాణం పూర్తైనా బస్సు షెల్టర్లు ప్రారంభించక పోవడంతో తమ గ్రామాలకు బస్సు ఎప్పుడు వస్తుందో అని నిరుత్సాహపడుతున్నారు.



**4కిలోమీటర్లు నడుస్తున్నాం..**

రోడ్లు బాగున్నా.. బస్సు సౌకర్యం లేక 4 కిలోమీటర్లు కాలినడకనే మాకు దిక్కు. నుంచి రోడ్డు వరకు నడిచి వెళ్లి అక్కడి నుంచి బస్సు, ఆటోల్లో ప్రయాణిస్తున్నం.

*-శోభ (లింగాల)*

**మా గ్రామాలు మహారాష్ట్ర పరిధిలో ఉన్నాయా?**



మా గ్రామాలేమైనా మహారాష్ట్ర పరిధిలో ఉన్నాయా?, మాకు మా గ్రామం నుండి ఆర్టీసీ బస్సులలో మహలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా ప్రయాణించాలని ఉండదా?, మా గ్రామానికి బస్సు ఎందుకు నడిపించడంలేదు?

*- శ్రీజ(నాగులపహాడ్)*



**బస్సు సౌకర్యం కల్పించాలి**

మా ఊరికి బస్సు సౌకర్యం లేక ప్రైవేటు వాహనాల్లో ప్రయాణిస్తున్నాం. అన్ని గ్రామాల్లో మహిళలు ఉచితంగా బస్సు ఎక్కుతున్నారు. మాకేమో బస్సే రాకపోవడంతో చాలా ఇబ్బంది అవుతుంది. పొద్దున, సాయంత్రం బస్సు వేస్తే మహిళలు, ఉద్యోగులు, విద్యార్థులకు మంచి ఉపయోగకరంగా ఉంటుంది.

*- విమల(నారాయణ గూడెం)*